# <u>జపాన్ ప్రధాన మంత్రి భారత అధికార పర్యటన (జనవరి 25-27 2014)</u>

జనవరి 22, 2014

భారత ప్రధాన మంత్రి, డా. మన్మోహన్ సింగ్ ఆహ్వానము పై, జపాన్ ప్రధాన మంత్రి గౌ. శింజో అబే 25-27 జనవరి, 2014 లలో భారత్ లో అధికార పర్యటన చేయనున్నారు. ఈ సంవత్సరపు భారత గణతంత్ర దినోత్సవ సంబరాలకు ప్రధాన మంత్రి అబే ముఖ్య అతిధి.

భారత్ మరియు జపాన్ సాంవత్సరీక శిఖర సమావేశము కొరకు ప్రధాన మంత్రి అబే ప్రధాన మంత్రి, డా. మన్మోహన్ సింగ్ ను కలుస్తారు. భారత్-జపాన్ ల వ్యూహాత్మక మరియు ప్రపంచ భాగస్వామ్యమునకు వారి చర్చలు మరింత బలమును మరియు అంశములను జోడించగలదు. జపాన్ ప్రధాన మంత్రి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జి ని కలుస్తారు మరియు గణతంత్ర దినోత్సవ పరేడ్ ను 26 జనవరి 2014 న తిలకిస్తారు.

ప్రధాన మంత్రి అబే తో పాటు వారి సతీమణి శ్రీమతి అకీ అబే కూడా వస్తున్నారు.

న్యూ ఢిల్లీ

జనవరి 22, 2014